www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 217 | బుధవారం | 01- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### ఇళ్ళు కోల్పోయిన బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందజేత



4

## మస్క్ కే ట్రంప్ మద్దతు



తొలిఅడుగు డెస్క్ : అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1 బీ వీసాల విషయంలో లొల్లి నడుస్తోంది. మస్క్ వర్సెస్ ట్రంప్ మద్దతుదారుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ లొల్లి మొదలవ్వడానికి ప్రధాన కారణం.. ఆర్టిఫిషియల్

2

## ఈ సమయంలో రాహుల్ వియాత్నం టూరా



2

తొలిఅడుగు, హైదరాబాద్ : లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ టాప్ లీడర్ రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు.

# మళ్లీ కోర్టుకు పిలుస్తాం




- బాధితులకు సమాధానం ఇచ్చే వ్యవధి ఇవ్వరా?
- ఇలాగైతే కమిషనర్‌ను మళ్లీ కోర్టుకు పిలిపిస్తాం..
- ఖాజాగూడ కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం

తొలిఅడుగు, హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు మరోసారి మండిపడింది. గతంలో హెచ్చరించినప్పటికీ హైడ్రాలో మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌ను స్వయంగా తాము హెచ్చరించినా మార్పు రాకపోవడం శోచనీయమంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇదే తీరును కొనసాగిస్తే మళ్లీ కోర్టుకు పిలవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఖాజాగూడ పరిధిలోని భగీరథమ్మ చెరువు ఆక్రమణల తొలగింపునకు కేవలం 24 గంటలు మాత్రమే గడువు ఇవ్వడాన్ని తప్పుపట్టింది. నోటీసులు ఇచ్చి 24 గంటలు గడవకముందే ఎలా కూల్చివేస్తారంటూ నిప్పులు చెరిగింది.

ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ఏరియాలో అక్రమ నిర్మాణాల నెపంతో వాటిని హైడ్రా మంగళవారం కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఈ కూల్చివేతలపై బాధితుడు మేకల అంజయ్య మరికొందరు వెంటనే హైకోర్టును ఆశ్రయించారు. వారు

2

## క్షమాపణ చెప్పిన మణిపూర్ సీఎం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : తెగల మధ్య గొడవలతో ఇటీవల మణిపూర్ అట్టుడికింది. ఈ ఏడాది ఆ రాష్ట్రంలో అల్లకల్లోల పరిస్థితులు కొనసాగాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ క్షమాపణలు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రజలకు ఎంతో

2

## మొట్టమొదటి గాజు వంతెన ప్రారంభం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశంలో ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో తమిళనాడు రాష్ట్రం ఒకటి. అక్కడ ప్రకృతి అందాలతో పాటు ఎన్నో ప్రముఖ ఆలయాలు ఉన్నాయి. వీటిని చూసేందుకు దేశ నలుమూలల నుంచి ప్రజలు నిత్యం తమిళనాడుకు పోటెత్తుతుంటారు. ఈ నేపథ్యంలో పర్యాటకులను

2

## పేదరికం లేని సమాజం రామారావు కల

### సీఎం చంద్రబాబు నాయుడు



తొలిఅడుగు, అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు నాయకులు, అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమం లో సీఎం చంద్రబాబు నాయుడు

2

## మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు

### పేర్ని నానిని ఎ6 చేరుస్తూ బందరు తాలూకా పోలీసు స్టేషన్ లో కేసు నమోదు



తొలిఅడుగు, అమరావతి : రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నానిని ఎ6 చేరుస్తూ బందరు తాలూకా పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు.నానికి సంబంధించిన ఫోన్‌పే, ఆన్ లైన్ బ్యాంకు లావాదేవీలను సేకరించడంతో పాటు పేర్ని ఆధ్వర్యంలో నగదు లావాదేవీలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. రేషన్ బియ్యం మాయం కేసులో ఎ1గా పేర్ని నాని భార్య జయసుధను

2

# మెరుగైన సేవల కోసం

## - సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- మొదటి దశలో నాలుగు జిల్లాల్లో నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రజలకు మరింత సమర్ధవంతంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్) తో పాటు కార్పోరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సీఎస్ఆర్ నిధులతో నిర్మించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2

## న్యూ ఇయర్ వేడుకలకు దూరం



తొలిఅడుగు, హైదరాబాద్ : నూతన సంవత్సర వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దూరంగా ఉండనున్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి నేపథ్యంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. మన్మోహన్ సింగ్ మృతికి వారం రోజులు సంతాప దినాలను రేవంత్ సర్కార్ ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన సంవత్సర సందర్భంగా పూల బొకేలు, శాలువాలు, స్వీట్ బాక్స్‌లు తీసుకురావద్దని పార్టీ శ్రేణులకు సీఎంఓ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

# మస్క్ కే ట్రంప్ మద్దతు

మొదటిపేజీ తరువాయి

ఇంటెలిజెన్స్ చీఫ్‌గా భారత సంతతికి చెందిన వెంచర్ క్యాపిటలిస్ట్, మస్క్ మిత్రుడైన శ్రీరామ్ కృష్ణన్‌ను నియమించడమే. శ్రీరామ్ కృష్ణన్ కు పదవి దక్కిన తర్వాతా ట్రంప్ క్యాంపులో చీలకలు ఏర్పడ్డాయి. నైపుణ్యం కలిగిన వలసదారుల కోసం గ్రీన్ కార్డ్‌లపై ఉన్న కంట్రీ క్యాప్‌లను తొలగించాలని.. గతంలో కృష్ణన్ బలంగా వాదించారు. కృష్ణన్ చేసిన ప్రకటనలపై ట్రంప్ మద్దతుదారులు విరుచుకుపడ్డారు. రైట్-వింగ్ ఇన్‌ఫ్లుయెన్సర్, ఇమిగ్రేషన్ విమర్శకురాలు లారా లూమర్.. శ్రీరామ్ కృష్ణ్ నియామకాన్ని తప్పుబట్టారు. ఇది "తీవ్రంగా కలవరపరిచే" అంశం అని లేబుల్ చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో ఆమె విమర్శలు గుప్పించారు. దీనితో, ఎక్స్ వేదికగా రెండు వర్గాల మధ్య ఘర్షణ పీక్స్‌కు చేరుకుంది. అమెరికా నిర్మాణాన్ని వైట్ యురోపియన్లు చేశారు గానీ.. భారతదేశం నుండి వచ్చిన థార్డ్ వరల్డ్ వలసదారులు కాదంటూ.. లారా సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, హెచ్-1బీపైనే వలసవచ్చిన ఎలన్ మస్క్‌తో సహా చాలా మంది లారా వ్యాఖ్యలపై మండిపడ్డారు. అత్యుత్తమ గ్లోబల్ టాలెంట్‌లను ఆకర్షించాలనే ఆలోచనను స్థిరంగా కొనసాగించాలని మస్క్ ఎప్పటి నుండో వాదిస్తున్నారు. అమెరికన్ టెక్నాలజీ, ఆర్థిక ఆధిపత్యం అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ వ్యక్తులను నియమించుకో బట్టే వచ్చిందనీ అమెరికా సామర్థ్యం దీనిపైన ఆధారపడి ఉందని మస్క్ మరోసారి ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# పేదరికం లేని సమాజం రామారావు కల

మొదటిపేజీ తరువాయి

పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పేదరికం లేని సమాజం నందమూరి తారక రామారావు కల.. సంపద సృష్టించాలి పేదరికం నిర్మూలించాలి అనేది తన ఆశయం అని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అలాగే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా.. 64 లక్షల మందికి ఏపీ ప్రభుత్వం ఇస్తుందని.. ఎన్టీఆర్ ప్రారంభించిన పెన్షన్ కార్యక్రమం.. రూ. 200 నుంచి 2000 చేసింది టీడీపీ ప్రభుత్వమేనని.. గత ప్రభుత్వం ముక్కుతూ మూలుగుతూ 3000 చేసిందని.. తాను అధికారంలోకి రాగానే పెన్షన్ 4000 చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. తనకు హైకమాండ్ ఎవరూ లేరని.. ఐదు కోట్ల మంది తెలుగు ప్రజలే తనకు హైకమాండ్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఇవాళ పల్నాడు జిల్లా యల్లమంద లో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఆయన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మాటాడుతూ.. ఐదేళ్ల పాటు కాలయాపన చేసి రాష్ట్రాన్ని అనాథలా మిగిల్చారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిని పరుగులు పెట్టిస్తున్నమని అన్నారు. ఏపీ అమరావతే ఏకైక రాజధాని స్పష్టం చేశారు. తెలుగు తల్లికి జలహారతి ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. పోలవరం నుంచి బనకచర్ల కు నీళ్లను తరలిస్తామని మాటిచ్చారు. కరువు రహిత రాష్ట్రంగా తయారు చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. తనకు హైకమాండ్ ఎవరూ లేరని.. ఐదు కోట్ల మంది తెలుగు ప్రజలే తనకు హైకమాండ్ అని సీఎం చంద్రబాబు అన్నారు.



# మెరుగైన సేవల కోసం

మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డితో కలిసి రంగారెడ్డి హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి గారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి శ్రీ జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ రెండు అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామనీ, ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తున్నామని ఈ నెలలోనే దీనికి శంఖుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్ గా ఉంటుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు.మొదటి దశలో నిర్మించే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు కనీసం మూడు ఎకరాల్లో ఉంటుందని పది నుండి పదిహేను వేల స్క్వేర్ ఫీట్లలో భవన నిర్మాణం ఉంటుందని వెయిటింగ్ హాలు, తాగునీటి సదుపాయము, విశాలమైన పార్కింగ్ వంటి వసతులు ప్రధానంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సమర్థవంతమైన సేవలు లభిస్తాయి. ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# ఈ సమయంలో రాహుల్ వియాత్నం టూరా

మొదటిపేజీ తరువాయి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో ఉందని ఈ సమయంలో రాహుల్ గాంధీ వియాత్నం పర్యటన ఆశ్చర్యకరంగా ఉందని విమర్శించారు. మంగళవారం ట్వీట్ చేసిన రాహుల్ గాంధీ.. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానించే డీఎన్ఏ కాంగ్రెస్ లోనే ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అన్నారు. పీవీకి కాంగ్రెస్ చేసిన అవమానాన్ని ప్రజలు మరిచిపోరన్నారు.

# మొట్టమొదటి గాజు వంతెన ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఆకర్షించేందుకు అక్కడి ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను, మౌలిక వసతులను కల్పిస్తోంది. ఇందులో భాగంగానే దేశంలోనే మొట్టమొదటిసారిగా గ్లాస్ బ్రిడ్జ్ ను నిర్మించింది. బంగాళాఖాతం మధ్యన ఏర్పాటు చేసిన ఈ గాజు వంతెనను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సోమవారం ప్రారంభించారు.

కన్యాకుమారి తీరంలో వివేకానంద స్మారక మండపానికి 77 మీటర్ల దూరంలో 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి హయాంలో తిరువళ్లువర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ విగ్రహ ప్రతిష్టాపన జరిగి జనవరి 1వ తేదీకి 25 ఏళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తమిళనాడు ప్రభుత్వం రెండు రోజులపాటు సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే వివేకానంద మండపం, తిరువళ్లువర్ విగ్రహాన్ని కలిపేలా దేశంలోనే మొదటిసారి సముద్రం మధ్యన ఈ గాజు వంతెనను తమిళనాడు ప్రభుత్వం నిర్మించింది. 77 మీటర్ల పొడవు ఉన్న ఈ అద్దాల వంతెన.. 10 మీటర్ల వెడల్పుతో నిర్మించారు. ఇక ఈ గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ వ్యయం.. రూ.37 కోట్లు. దీనికి గత ఏడాది మే 24వ తేదీన శంకుస్థాపన చేయగా ఇటీవలె పూర్తయింది. రేపటి నుంచి సిల్వర్‌జూబ్లీ వేడుకల నేపథ్యంలో ఈ గాజు వంతెనను సీఎం ప్రారంభించారు. ఈ వంతెనకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

చేర్చారు. బియ్య మాయం కేసులో ఎ2 నుంచి ఎ5 వరకు నిందితుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. రేషన్ బియ్యం మాయం కేసులో నిందితులకు మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజులు రిమాండ్ విధించింది. నిందితులను మచిలీపట్నంలోని సబ్ జైలుకు పోలీసులు తరలించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న గోదాము మేనేజర్ మానస తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లర్ బొర్రా అంజనేయులు, లారీ డ్రైవర్ మంగారావు సోమవారం రాత్రి 11 గంటలకు న్యాయమూర్తి ఎదుట పోలీసులు హాజరుపరిచారు. ఇప్పటికే ఈ కేసులో ఎ1గా ఉన్న పేర్ని జయసుధకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

# క్షమాపణ చెప్పిన మణిపూర్ సీఎం

మొదటిపేజీ తరువాయి

కష్టంగా గడిచిపోయిందని, ఎంతో మంది తమ కుటుంబాలను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెగల వైరంతో దాదాపు 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని బీరేన్ సింగ్ చెప్పారు. చాలామంది ఇళ్లను వదిలిపెట్టి పోయారని తెలిపారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వేలకు పైగా కేసులు నమోదయ్యాయని, 625 మంది నిందితులు అరెస్టయ్యారని చెప్పారు. పోలీసులు మొత్తం 5,600 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. అయితే గత నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొందని బీరేన్ సింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తగినంత భద్రతా సిబ్బందిని పంపిందని చెప్పారు. కొత్త సంవత్సరంలో పూర్తిస్థాయిలో శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన తప్పిదాలను క్షమించుదామని, చేదు జ్ఞాపకాలను మర్చిపోదామని చెప్పారు. అన్ని జాతుల ప్రజలు కలసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్త సంవత్సరంలో అందరం కొత్త జీవితాలను ప్రారంభిద్దామని బీరేన్ సింగ్ పిలుపునిచ్చారు.

# మళ్లీ కోర్టుకు పిలుస్తాం

మొదటిపేజీ తరువాయి

దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం విచారణ జరిపింది. తొలుత పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నెం 18/ఇలో 12,840 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని చెప్పి ఏ విధమైన నోటీసులు జారీ చేయకుండానే కూల్చివేశారని కోర్టుకు తెలిపారు.

దీనిపై హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి స్పందిస్తూ.. హైడ్రా అధికారులు అకడ విచారణ జరిపిన తరువాతనే చర్యలు తీసుకున్నారని చెప్పారు. అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేశారని, వాటిని కూల్చేస్తే పిటిషనర్లు కోర్టుకు వచ్చారని జీహెచ్ఎంసీ న్యాయవాది వాదించారు. వాదనల అనంతరం ధర్మాసనం స్పందిస్తూ.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని నిలదీసింది. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా 24 గంటల సమయం మాత్రమే ఇస్తారా అంటూ న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ నిప్పులు చెరిగారు.

హైడ్రా ఇచ్చే నోటీసుకు సమాధానం ఇచ్చే గడువు ఇవ్వాలి కదా, గడువు కూడా లేకుండా నోటీసు ఇచ్చి ఉపయోగం ఏమిటని నిలదీశారు. బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణల తొలగింపునకు సంబంధించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మరోసారి హైడ్రాకు ఆదేశాలు జారీచేశారు. షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ ఇచ్చేందుకు బాధితులకు గడువు ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. తీసుకునే చర్యలు చట్టప్రకారం ఉండాలని నొకి చెప్పారు.

# అభివృద్ధి లో అదొగతి...క్రైమ్ రేట్ లో పురోగతి



తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 31 : గత కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధిలో బంగారు తెలంగాణగా ఉన్న ఈ రాష్ట్రం, రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నేరాల ఘోరాల తెలంగాణగా మార్చే ప్రయత్నం చేస్తుందని ఈ సంవత్సరం పాలన ద్వారా అర్థమవుతుందని మాజీ ఏఎంసి చైర్మన్ పాల సాయిరాం అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు భూపేష్ తో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఆలన, పాలన భద్రత, అభివృద్ధి, సంక్షేమం అనే నినాదాలు ఉండేదని, కానీ ఈ ప్రభుత్వంలో భద్రత కరువైందన్నారు. గత ప్రభుత్వంలో నిఘా నేత్రాలు నేరస్తుల మీద, డెకాయిట్ ల మీద ఉంటే ఈ ప్రభుత్వంలో ప్రతిపక్షాల మీద, కాంగ్రెస్ కు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న జర్నలిస్టుల మీద నిఘా నేత్రాలు పని చేస్తున్నాయన్నారు. ప్రజలకు భరోసా కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ఒక్క సంవత్సరంలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం ఏది లేదన్నారు. ఇంత మంచి రికార్డు నెలకొల్పిన సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన ఎద్దేవా చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ, రాజ్యాంగం పట్ల పోలీస్ శాఖ అవగాహన కల్పిస్తే ఈ ప్రభుత్వం పోలీసులపై ప్రతిపక్షాల మీద ప్రతీకార భావనతో మాత్రమే చేస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు మొహీజ్, శ్రీకాంత్ గౌడ్, సయ్యద్, ఆంజనేయులు, బాబ్ జాని, రమేష్ పలువురు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు :

**- కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్**



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 31 కల్వకుర్తి నియోజకవర్గం : కడ్తల్ మండల కేంద్రంలో ప్రజల సమస్యలకై నిరంతరం శ్రమిస్తూ ప్రజల కొరకై ఎంతో కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇండ్లులేని నిరు పేదలకు ఇండ్లు ఇవ్వాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లలేని నిరుపేదలను సర్వే మొబైల్ యాప్ ద్వారా గుర్తించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ అన్నారు. ఈ సర్వే డిసెంబర్ 31 లాస్ట్ కావడంతో చెల్లంపల్లి గ్రామపంచాయతీ. వంపుగూడ గ్రామంలలో చాలా స్పీడ్ గా ఈరోజు ఉదయం 8 గంటల నుండి చేయడం జరుగుతుందని పోతుగంటి అశోక్ అన్నారు జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ గంప వీరయ్య సిరిగిరి రవి పోతుగంటి శివ పోతుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఎం జనగామ జిల్లా 3వ మహాసభలో తీర్మానాలు

**- సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి**




తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 31 : జనగామ 2024 డిసెంబర్ 27 28 స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో జనగామ జిల్లా సిపిఎం 3వ మహాసభలు కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ నగర్ లో జరిగాయి. మొదటి రోజు భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. తర్వాత జరిగిన మహాసభలో జిల్లా అభివృద్ధికి మూడు సంవత్సరాల్లో నిర్వహించబోయే పలు తీర్మానాలను మహాసభ ఆమోదించింది పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. జనగామ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని నీటి వనరులప్రాజెక్టు పూర్తి చేయాలని విద్యా వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని తీర్మానం చేయడం జరిగింది, జిల్లాలో 22 శాతంగా ఉన్న దళితులను 12 శాతంగా ఉన్న గిరిజనులను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. జిల్లాలో సగభాగంగా ఉన్న మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని వరకట్న వేధింపులు ఆపాలని మహిళలను సమానంగా గౌరవించాలని తీర్మానం చేయడం జరిగింది. జిల్లాలో ప్రజలకు నష్టం కలిగిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలి. జిల్లాలో రైతాంగ సమస్యలు పరిష్కరించి రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలి. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనిలో పని దినాలు పెంచి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని పని భద్రత కల్పించాలి. జిల్లాలో గణనీయంగా ఉన్న వృత్తుదారులను వారి వృత్తులను ఆధునికరించి ఆదుకోవాలని కోరారు. జిల్లాలో ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని ఇందిర ఇండ్లు అందరికీ ఇవ్వాలి. అన్ని రకాల పెన్షన్స్ రేషన్ కార్డ్స్ ఇవ్వాలి. ఉద్యోగుల సమస్యలన్నింటిని పరిష్కారం చేయాలి. జిల్లాలో ఉన్న అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలి. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. జిల్లాలో ఉన్న మైనార్టీలను అన్ని రంగాల్లో అభివృద్ధి అయ్యేవిధంగా కృషి చేయాలి. జిల్లాలో పేరుకుపోతున్న మూడవ విశ్వాసాలను మూఢనమ్మకాలను అరికట్టే విధంగా సాంస్కృతిక రంగం అభివృద్ధి కావాలి. ఇది సమాజ పురోగమనానికి ఉపయోగపడుతుంది. జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి. జిల్లాలో 6 గ్యారెంటీలనుసక్రమంగా అమలు చేయాలి. బస్సు సౌకర్యం లేని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. పై సమస్యలు పరిష్కరించాలని మహాసభలో తీర్మానం చేయడం జరిగింది . 25 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నికైనది అని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు, యాదగిరి, ఈ అహల్య రాపర్తి సోమయ్య, బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, పొత్కనూరిఉపేందర్, మునిగల రమేష్, నాయకులు కళ్యాణం లింగం బోట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్, పి కనక చారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి రాహుల్ హెగ్డే సూచన మేరకు పోలీస్ అక్క కార్యక్రమం.

తొలి అడుగు, ఇల్లంతకుంట, డిసెంబర్ 31: మండల కేంద్రంలోని వాణీ నీకేతన్ హై స్కూల్ లో ఈ రోజు జిల్లా ఎస్ పి సూచనల మేరకు పోలీస్ అక్క ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి మరియు అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఎలా ఉండాలో ఇల్లంతకుంట %బౌజ% ప్రవళిక అద్వర్యం లోఅవగాహనా కల్పించడం జరిగింది. ఎవరైనా లైంగికంగా వేధించిన,ఆకతాయిల వలన ఇబ్బంది కలిగిన అత్యవసర సమయం లో 100 డయల్ ద్వారా తెలియజేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరాస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మరియు హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ రెడ్డి విద్యార్థినీలు పాల్గొనడం జరిగింది.




# ప్రజా ప్రభుత్వం సంకల్పించిన సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇళ్లు

**- అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ**

**- 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత**

**- కాంగ్రెస్ నేత అజ్జు యాదవ్**

తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 31 : మండల పరిధి చేర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలోనితెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే రాష్ట్ర ముఖ్యమంత్రి పొన్నం ప్రభాకర్,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి,సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు. పాల్గొని సందర్శించారు .ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం సంకల్పించిన సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇళ్లు,వీటికి 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అంగజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల రాజు యాదవ్, గాలిపల్లి నర్సయ్య,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు భైరోజు రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నాల మల్లేశం,గాలిపల్లి యేసేఫ్,రాజబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆటంకాలు చోటు చేదుకోకుండా చూసుకోవాలి

**- రాజగోపాల్ పేట ఎస్సై ఎండి ఆసిఫ్**



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 31: పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్ధిక శు భాకాంక్షలు న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలను పాటించ వల్సిందిగా విజ్ఞప్తి. నూతన సంవత్సర వేడుకలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా, అన్ని జాగ్రతల తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

# విజయ్ భాస్కర్ రెడ్డి దంపతులను సన్మానించిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్:



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 31 : మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి దంపతులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆసియాలోనే రెండు అతిపెద్ద పిరమిడ్ అయిన మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ కడ్తాల్ కు వన్నెతెచ్చే విధంగా ఉందని ఆయన అన్నారు. ప్రపంచ ధ్యానులంతా కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకొని 11 రోజులపాటు ధ్యానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. 11 రోజులపాటు వచ్చినటువంటి ధ్యానంలోకి ఎలాంటి లోటుపాటి లేకుండా చూసుకొని విజయవంతంగా ముగించినందుకు ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డికి అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు జగన్ అంజి ప్రేమ్ రాజు భీమన్ శ్రీను గణేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

– మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 31 : జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, మీ అందరికి మంచి జరగాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షించారు.. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాన్నరు.. ముఖ్యంగా విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలు ఎంచుకొని వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని హరీష్ రావు గారు కోరారు. మీరు ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని కోరుకున్నారు..2024 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ,2025 లోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ మరొక్కసారి అందరికీ " హ్యాపీ న్యూ ఇయర్ " మందు తాగి బండి డ్రైవింగ్ చేయకండి మీ కుటుంబాలకు దూరం కాకండి అని ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్లు తిరుపతయ్యకు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, డిసెంబర్ : 31 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియామకమైన రాచమల్ల తిరుపతియ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల ధనుంజయ గౌడ్, కీర్తి రమేష్, దండ మల్లికార్జున్, కీర్తి వెంకటేశం, బత్తిని శెట్టయ్య గౌడ్, ఎల్లంకి పోతులూరు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తహసిల్దార్ : పి. శ్రీనివాస్ రెడ్డి

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ డిసెంబర్ :31 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం రోజు విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం అందించే మేను ప్రకారం సరిగా నడుస్తున్నదా లేదా శుభ్రతను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేస్తున్న మండల తహసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించవలసిన భోజనాన్ని సూచి శుభ్రతతో విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం అందిస్తున్న మేను ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ళు కోల్పోయిన బాధితుడికి రూ.10 వేల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేత

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 31 : ఐక్యత పౌండేషన్ ద్వారా అనేక సేవ కార్యక్రమలు చేపట్టిన మన కల్వకుర్తి ముద్దు బిడ్డ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజల కొరకై నిరంతరం పోరాడే ప్రజాశ్రయసు కలిగిన ప్రభుత్వం తో సంబంధం లేకుండా పౌండేషన్ ద్వార అనేక సేవ కార్యక్రమాలు చెప్పటి ప్రజల మనసులో నిలిచిపోయిన సుంకిరెడ్డి రఘూవేందర్ రెడీ కల్వకుర్తి మండలం తర్నికల్ తండా కి చెందిన సీత్యా నాయక్బి ఇల్లు షాక్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైపోయింది,కట్టు బట్టలతో సహా అన్ని పూర్తిగా దగ్ధమైపోయాయి...ఈ విషయం తెలుసుకున్న టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా 10,000/– (పది వేలు) రూపాయలను అందించడం జరిగింది... బాధితునితో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మళ్లీ ఇల్లు కట్టుకోవడానికి తన వంతు సహాయాన్ని ఖచ్చితంగా చేస్తానని చెప్పి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది...ఈ నగదును యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు,తండా యువజన కాంగ్రెస్ నాయకుడు రాజు నాయక్ లు బాధితునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు , చంద్రు, వసురాం, గోపాల్, లక్పతి, వినోద్ , రాజు తదితరులు పాల్గొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించాలి

**– ఇండ్లులేని పేదలందరికి వెంటనే ఇండ్లు మంజూరి చేయాలి – సిపిఎం వలిగొండ పట్టణ కమిటి డిమాండ్**



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, డిసెంబర్ : 31 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల ద్వారానే గుర్తించాలని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇండ్లను మంజూరు చేయాలని ఇండ్ల మంజూరిలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతను పాటించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ లు డిమాండ్ చేశారు. మంగళవారం రోజు వలిగొండ పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అనేకమంది పేదలకు ఇండ్లు లేక సంవత్సరాల కొద్దీ అద్దె ఇళ్లలో నివాసం గడుపుతున్నారని వారందరికీ ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభ నిర్వహించి గ్రామసభలో ఎంపిక చేయాలని ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నిలిపివేసిన రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించి డివైడర్స్ ను ఏర్పాటు చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్లను నిర్మాణం చేయడం వల్ల సంవత్సరం గడవకముందే రోడ్లు పగుళ్లు ఏర్పడ్డాయని నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై ఉదాసీనంగా వివరించిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణంలో మిగిలిపోయిన సిసి రోడ్లను పూర్తిచేయాలని 65 సంవత్సరాల నిండి అర్హులైన వారందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నానంచర్ల రమేష్, నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి, అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత ఇద్దరి రిమాండు



తొలి అడుగు, ఇల్లంతకుంట, డిసెంబర్ 31 ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు బిక్కవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు మధ్యాహ్నం దాదాపు 12:30 సమయం లో పొత్తుర్ గ్రామం నుండి వల్లంపట్ల గ్రామానికి కర్ల దినేష్ తండ్రి స్వామి వయసు 21 సంవత్సరాలు, మరుపాక వంశీ తండ్రి ముత్తయ్య వయసు 21 సంవత్సరాలు అనే వ్యక్తులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో రెండు ట్రాక్టర్లను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరినీ రిమాండ్ కు పంపడం జరిగిందని, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుగుందని హెచ్చరించడం జరిగింది.

# కెసిఆర్ హరీష్ రావు ఆదేశాలతో లబ్ధిదారునికి చెక్కుల పంపిణీ

**– నూనె కుమార్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండలం**




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 31 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు సూచన మేరకు కొండపాక మండలంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన ఎల్లూరి రాజు గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా ఆర్థికపరమైన ఇబ్బందులతో ఆ కుటుంబం ఉండగా ఇట్టి సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులు బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ దృష్టికి తీసుకురాగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో 60000 రూపాయలను మంజూరు చేయించి ఈరోజు లబ్ధిదారుడైన ఎల్లూరి రాజుకు చెక్కును అందించడం జరిగిందని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఆరోగ్య పరంగా ఏలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే మీకు ఆపదలో అండగా ఉంటామని గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బారాస యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ విభాగ అధ్యక్షులు పల్లె బాబు, మైనార్టీ నాయకులు ఎండి ముగ్ధమ్, సీనియర్ నాయకులు మెరుగు నాగరాజు, అంజి ముదిరాజ్, తలారి ప్రేమ్చంద్, మెరుగు శ్రీనివాస్, పంబాల నరసింహులు, ఆత్మూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి విద్యార్థుల చే నిత్యావసర వస్తువిక్రయశాల ఏర్పాటు







తొలి అడుగు పరవాడ డిసెంబర్ 31: సంస్కృతి విద్యార్థుల చే నిత్యావసర వస్తువిక్రయశాల ఏర్పాటు సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రాథమిక విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు భాస్వామ్యం తో చిన్నారుల చేత నిత్యావసర వస్తూ విక్రయశాలను "దేశ భవితకు సామాజిక వ్యవస్థాపిక విద్యా అవసరం" అనే ముఖ్యోద్దేశంతో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ అవుట్‌లెట్ ఫెయిర్‌ను ప్రారంభించిన పాఠశాల డైరెక్టర్ పి. ఉదయనాగశ్రీ,చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తల్లిదండ్రులు గుర్తించ వలిసిన ఆవశ్యకత ఎంత అయినా ఉంది అని అందుకు విద్యార్థి దశ నుండి ప్రోత్సహించుటకు విద్యలో అంతర్భాగమైన ఇటువంటి కార్యక్రమంలు ఉపయోగపడతాయని చెప్పారు. మూడు గంటల పాటు సాగిన

ఈ మాల్ లో తాజా పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్, పూలమొక్కలు,పిండివంటలు,పాలఉత్పత్తి పదార్ధాలు, విక్రయించిన చిన్నారులు చదువు నేర్పిన ఉపాధ్యాయలకే వారు అమ్ముతున్నా వస్తువులో ఉన్న పోషకావిలువలు,

ఉపయోగించే మోతాదు, తీసుకోనే సమయం, మరిన్ని ఉపయోగం గురించి విశధికరిస్తూ, ఎకో-ఫ్రెండ్లీ బ్యాగ్ లలో వాటిని కొన్నవారికి అందజేయడం చూపారులను ఆకట్టుకొంది అని అన్నారు. ఈ కార్యక్రమంను నిర్వహించిన ఉపాధ్యాయులు లీలా, అరుణ, ఉమా, శ్రీదేవి లను, ఈ కార్యక్రమం కోసం వ్యయ-ప్రయాసలు పడిన చిన్నారుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, సీఈఓ కె. నిశాంత్ అభినందనలు తెలిపారు.

# వెన్నలపాలెం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా విభజించాలి

**– ఎమ్మెల్యే పంచకర్ల కు వినతిపత్రం అందచేసిన వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు**




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 31 : పరవాడ మండలం వెన్నలపాలెం గ్రామ పంచాయతీ ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చెయ్యాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కు వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు వినతి పత్రం అందచేశారు. పరవాడ గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెన్నలపాలెం గ్రామంలో సుమారు 3000 జనాభా , 850 గృహాలు,486 రైతులు కలిగివున్న ప్రాంతంగా, గతంలో అనేక పౌరసేవలకు గ్రామ సచివాలయం ఏర్పడిందంటూ, అయితే వెన్నలపాలెం రెవెన్యూ గ్రామం కానందున రైతులు పరవాడ, రావాడ, ఈ. బోనంగి, స్వయంబువరం, పి. బోనంగి ఇలా అనేక కిలోమీటర్లు వేరువేరు పంచాయతీలకు ప్రయాణించి వారి పనులు చేసుకొనటకు ఇబ్బంది పడుతూ, అయినప్పటికీ వారి పనులు అవక మండల కేంద్రానికి వెళ్లగా సంబంధిత వి.ఆర్.ఓ అందుబాటులో లేకపోవడంతో రైతులు పనులకు ఆలస్యమై నాన అవస్థలు పడుతూ నరకయాతన పడుతున్నారు. అయితే ప్రభుత్వం చేపట్టిన "శాశ్వత భూ రీ సర్వే " కార్యక్రమంలో వెన్నెల పాలెం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా విభజించి మా గ్రామ రైతులకు మా ద్వారా సేవలో అందుబాటులోకి వచ్చేటట్లు ఏర్పాటు చేస్తారని వెన్నెలపాలెం గ్రామ రైతులు తరపున ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ను వినతిపత్రం లో కోరుతున్నట్లు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# సంపాదకీయం

వైవిధ్య భరిత భారతంలో నూతన సంవత్సర వేడుకలు

భిన్నత్వంలో ఏకత్వం సువిశాల సుందర భారత జన నందన వనం. ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు వేరైనా నా భరతమాత కంఠాన చేరిన పలు పుష్పాలు ఏరి కూర్చిన అలంకరించిన సుగంధ మాల. ఇక్కడి వైవిధ్యత స్వదేశీయులకు గర్వకారణం, విదేశీయులకు ఈర్ష్యాజనకం. ఆధునిక పాశ్చాత్య సమాజం ప్రతి ఏట ఘనంగా జరుపుకునే 2025 నూతన సంవత్సర వేడుకలు నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారంలోకి రావడం, భారతీయులు కూడా ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించుకోవడం చూస్తున్నాం. 1582లో రోమన్ క్యాథలిక్ చర్చ్ 'పోప్ గ్రిగోరీ' స్థాపించిన గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏట 31 డిసెంబర్, 01 జనవరి రోజుల్లో గడిచిన 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, రానున్న 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం తెలుపుతూ వయోభేదం లేకుండా పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. నూతన సంవత్సర దినం రోజు ప్రభుత్వ సెలవు కానప్పటికీ ఇండియాలో ఆపాలగోపాలం 31 డిసెంబర్ రాత్రి నుంచి 01 జనవరి వరకు ఉత్సవాలు, పార్టీలు, సినిమాలు చూడడం, టీవీ కార్యక్రమాలను తిలకించడం, కేకులు కట్ చేయడం, రెస్టరెంట్లు/రిసార్టుల్లో గడపడం, నూతన వస్త్రాలు ధరించడం, దేవాలయాలు/చర్చిలకు వెళ్లడం, నూతన సంవత్సర వేళ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకోవడం లాంటివి సర్వసాధారణంగా జరుగుతుంటాయి.

సువిశాల భారతంలో వివిధ వైవిధ్యభరిత నూతన సంతవత్సర వేడుకలు:

భారత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు, సాంప్రదాయాలు, భాషల 1.42 బిలియన్ల జనులు చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సంవత్సర పండుగలను పంటలు కోసే సీజన్‌లో నిర్వహించుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తున్నది. తెలుగు, కన్నడ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను "ఉగాది పండుగ" రూపంలో జరుపుకుంటున్నారు. అదే విధంగా పంజాబీలు "బైసాకీ పండుగ"ను, గుజరాతీలు "బెస్తు వరస్ పండుగ"ను, బీహార్/ఝార?ండ్‌లో "జూడె శీతల్"ను, ఈశాన్య రాష్ట్రాలు "బోహగ్ బిహూ పండుగ"ను, మహారాష్ట్రలో "గుడి పడ్వా పండుగ"ను, సింధీలు "చెట్టీ ఛాంద్? పండుగ"ను, కాశ్మీరీ హిందువులు "నవ తేజ్ పండుగ"ను, పార్సీలు "జెమ్షేడీ నవ్రోజి పండుగ"ను, కేరళలో "విషు పండుగ"ను, తమిళనాడులో "పుతండు పండుగ"ను, ఒడిసాలో "పాన సంక్రాంతి పండుగ"ను, అస్సాంలో "బోహగ్ బిహూ పండుగ"ను, ముస్లిమ్‌లు హిజ్రీ క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సంవత్సర పండుగలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ కొత్త సంవత్సర వేడుకలతో పాటు 'గ్రిగోరియన్ క్యాలెండర్' ప్రకారం 01 జనవరి రోజున కూడా "న్యూ ఇయర్ డే" వేడుకలను ఘనంగా జరుపుకోవడం విశేషం.

2024 సింహావలోకనం – 2025లో చేపట్టవలసిన సత్కార్యాల తీర్మానాలు చేసుకుందాం:

భారత దేశవ్యాప్తంగా గ్రామాల నుండి మహానగరాల వరకు నూతన సంవత్సర వేడుకలను 31 రాత్రి నుంచి 01 జనవరి వరకు నిర్వహించుకోవడం, ఏటేటా ఈ సంస్కృతి పెరిగి పోవడం, పలు సందర్భాల్లో పరిధిలో దాటడం గమనిస్తున్నాం. మనకే స్వంతమైన నూతన సంవత్సర వేడుకల నిర్వహణను నిర్లక్ష్యం చేయకుండా వాటిని ఘనంగా జరుపుకుంటూనే 01 జనవరి "న్యూ ఇయర్ వేడుక"లను కూడా జరుపుకుందాం. 2024లో మనం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ, 2024 వైఫల్యాల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ, 2025లో మనం చేపట్టవలసిన కార్యాలను నిర్ణయించుకొని, సాఫల్య సిద్ధికి సకల శక్తియుక్తులను ఒడ్డి ప్రతి ఏటా ఆశించిన స్థాయిలో ముందడుగు వేద్దాం, మనం ఎదుగుతూ మన దేశాభివృద్ధికి ఊతం ఇద్దాం.

పెరుగుతన్న పాశ్చాత్య వింత పోకడలు:

"పొరుగింటి పుల్ల కూర రుచి"గానే ఉంటుందని, "ఘర్‌కా మర్గీ దాల్ కీ బరాబర్" అవుతున్నదని గమనించి మన సంస్కృతులను కాపాడుకుంటూనే ఇతరుల వేడుకల్లో సహితం పాల్గొందాం. మన మహానగరాలు ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాదు లాంటి నగరాల వీధులు 31 డిసెంబర్ రాత్రి యువతతో నిండి పోవడం, బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకోవడం, పిచ్చి ముదిరి అతిగా ఆల్కహాల్ సేవించి వాహనాలు నడపడం లేదా నడి వీధుల్లో వికారమైన నృత్యాలు చేయడం, పబ్బుల్లో గబ్బు పనులు చేయడం లాంటి విపరీతాలను చూస్తున్నాం.

పర్వదినాలు, వేడుకలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులు అసహ్యించుకునే దుస్థితిలోకి జారవద్దని గమనిద్దాం. మన ప్రవర్తన మన వారినే ఇబ్బంది పెట్టే విధం ఉండకూడదని గమనిద్దాం.

## కేకులు,పూల బొకేలు, దండలు తేవద్దని, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల విజ్ఞప్తి

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 31 : పరవాడ నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కి శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేస్తున్న పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్ డి ఎ మహా కూటమి నాయకులకు కార్యకర్తలకు మరియు పంచకర్ల అభిమానులకు, రేపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దాట్ల మెన్షన్ ఫంక్షన్ హాల్ సుజాతనగర్ 80 ఫీట్ రోడ్డు పెందుర్తి నందు అందుబాటులో ఉంటారని అయిన తెలిపారు. మాజీ ప్రధాని కీర్తిశేషులు మన్మోహన్ సింగ్ సంతాపదినాలున్న సందర్భంగా కేక్ లు, ఫ్లవర్ బొకేస్ మరియు పులదండలు తీసుకురావద్దని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పాఠశాల విద్యార్థులకు మరియు వయోవృద్ధులకు ఉపయోగపడే విధంగా పుస్తకములు పెన్నులు పండ్లు మరియు శాలువాలు ( దుప్పట్లు) తీసుకొస్తే విద్యార్థులకు వృద్ధులకు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



## ఏపీలో ఒకరోజు ముందుగానే పెన్షన్ లు పంపిణీ : సర్పంచ్ చింతకాయల

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 31: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్,ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మత్స్యకార ప్రదాన కార్యదర్శి ,పంచాయతీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. తెల్లవారుజామున 5 గంటలు నుండి అవ్వతాతలకు ఇండ్ల వద్దకు వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడంతో ఎంతో ఆనందకరంగా ఉందని గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటీసి అర్జిల్లి దేవిరవి, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు,చింతకాయల అప్పారావు,పంచాయతీ కార్యదర్శి రజని,మరియు సచివాలయం సిబ్బంది,అంగన్‌వాడీ టీచర్ లు ,డ్వాక్రా సీఐ లు తదితరులు పాల్గొన్నారు.



## సరిగా ఉడకని అన్నం తినడం ఎంత ప్రమాదకరమో తెలుసా?



తొలిఅడుగు, ఆరోగ్యం :మన భారతదేశం అంటే వ్యవసాయ ఆధారిత దేశం. మన దేశంలో ఎక్కువగా వరి ఇంకా గోధుమ పండిస్తారు. ఇందులో చాలామంది కూడా అన్నం ఆహారంగా తీసుకుంటారు. కొంతమంది రోజులో త్రీ టైమ్స్ అన్నమే తింటే మరికొందరు ఉదయం టిఫిన్, చేసి, మధ్యాహ్నం, రాత్రి రైస్ తింటుంటారు. ఇక అన్నం లో ఎక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్స్ అనేవి ఉంటాయి.ఇక ఇవి శరీరానికి కావల్సిన శక్తిని బాగా అందిస్తాయి. అయితే అన్నం ఎవరయినా వండుకుంటారు. కొందరు గ్యాస్, కుక్కర్లో వంట చేసుకుంటే మరికొందరు పొయ్యి మీద వంట చేసుకొని తింటారు. ఇక అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదే అయినా కొన్ని విషయాల్లో జాగ్రత్తలు పాటించకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు అవి ఏంటో ఇప్పుడు తెల్సుకుందాం. ఇక ఈ రోజులో మనం తినే ఆహారాలు ఎక్కువగా అనేక రసాయనాలతో నిండి ఉంటున్నాయని అందరికి తెలుసు. మన జీవనశైలిలో మనకు తెలియకుండానే ఈ హానికరమైన రసాయనాలను మనం తీసుకుంటున్నాం. అయితే ఫ్యూచర్ లో ఇది చాలా ప్రమాదాన్ని కలిగిస్తుందంటున్నారు వైద్యులు. ముఖ్యంగా మనం వండుకునే బియ్యం సరిగ్గా ఉడకకపోతే చాలా ఇబ్బందులు తలెత్తుతాయంట. ఉడకకుండా తినడం వలన క్యాన్సర్ బారిన పడి, చనిపోయే ప్రమాదం ఉన్నదంట. అందువలన తప్పనిసరిగా, అన్నాన్ని తప్పనిసరిగా ఉడికించి తీసుకోవాలంటున్నారు నిపుణులు. అంతే కాకుండా బియ్యాన్ని నీటిలో నానబెట్టి తీసుకోవడం ఇంకా మంచిదంట. దీనివలన ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవంట.

## చూడడానికి చిన్న కాయ అయినా.. పోషకాలలో మాత్రం మిన్న..!

తొలిఅడుగు, ఆరోగ్యం :సీజన్‌లతో సంబంధం లేకుండా ప్రతి సీజన్‌లోనూ దొరికే కూరగాయల్లో దొండకాయ ఒకటి.దొండకాయను రకరకాల కూరలు ఉపయోగిస్తుంటారు.కానీ కొందరు మాత్రం దొండకాయను తినడానికి అస్సలు ఇష్టపదరు.కానీ దొండకాయలని సుగుణాలు తెలిస్తే అసలు అలా చేయలేరు.ఎందుకంటే మరెన్నో అనారోగ్య సమస్యలను సైతం దూరం చేస్తుంది.అస్సలు దొండకాయ తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చో ఇప్పుడు మనము తెలుసుకుందాం పదండీ..ఈ మధ్యకాలంలో ప్రతి పదిమందిలోనూ ఆరు మంది డయాబెటిస్తో బాధపడుతూ ఉన్నారు అలాంటి వారు దొండకాయ తింటే చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.ఎందుకంటే,రక్తంలోని గ్లూకోజ్ లెవెల్స్ ని తగ్గించడంలో దొండకాయ అద్భుతంగా పనిచేస్తుంది.వీరు వారానికి రెండు సార్లనా దొండకాయను వారి ఆహారంలో చేసుకోవడం ఉత్తమం.ఇలా తరచూ దొండకాయలు తీసుకోవడం వల్ల ఇందులో అధికంగా ఉన్న క్యాల్షియమ్, మెగ్నీషియమ్ వంటి పోషకాలు పుష్కళంగా అంది,ఎముకలు, దంతాలు దృఢంగా మారతాయి. మరియు ఇందులో ఉన్న ఆంటీ బ్యాక్టీరియాల్ గుణాలు, విటమిన్ సి మన శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచుతాయి.ఎందుకంటే మనం శరీరంలో రోగనిరోధక శక్తి ఉంటేనే కరోనా వైరస్ మరియు మామూలు సీజనల్ రోగాలకు దూరంగా ఉండవచ్చు.ఈ కాయలను ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# 2025 లక్కీ ఇయర్



తొలిఅడుగు, సినిమా :వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మర్చిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.

# అందంలో అప్సరస కానీ అవకాశాలు మాత్రం నిల్..



తొలిఅడుగు, సినిమా : మెహరీన్ కౌర్.. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన కృష్ణగాడి వీర ప్రేమ గాద తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది ఈ చిన్నది. ఈ మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత ఫిల్లౌరి అనే హిందీ తో బాలీవుడ్లోకి కూడా అడుగుపెట్టింది. ఇక తిరిగి తెలుగులో తెలుగులో మహానుభావుడు, రాజా ది గ్రేట్ లాంటి సూపర్ హిట్ లనుఈ అందుకుంది. ఆతర్వాత తమిళ్ లోనూ అదృష్టం పరీక్షించుకుంది ఈ చిన్నది .కానీ అక్కడ సక్సెస్ కాలేకపోయింది.ఆ తర్వాత తెలుగులో వరుసగా జవాన్, పంతం, కవచం, లు చేసింది ఈ లన్నీ డిజాస్టర్స్ గా నిలిచాయి. అదే సమయంలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఎఫ్2 తో సాలిడ్ సక్సెస్ అందుకుంది. ఈ లో హానిగా కనిపించి మెప్పించింది.ఆ తర్వాత వరుసగా ఈ చిన్నది చేసిన లన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. చివరిగా ఎఫ్3 తో సక్సెస్ అందుకుంది. ఇదిలా ఉంటే అప్పట్లో పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు ఇప్పుడు హాట్ లుక్ లోకి మారిపోయింది.అవకాశాలు తగ్గుతున్నాయి భావిస్తుందో ఏమో కానీ గ్లామర్ షోతో రెచ్చిపోతుంది ఈ ముద్దుగుమ్మ. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కట్టిపడేస్తుంది. సన్నజాజిగా మారి మతిపోగొడుతోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన హాట్ ఫోటోలు కుర్రాళ్లకు నిద్ర పట్టకుండా చేస్తున్నాయి.

# దూరం పెట్టారంటూ నటి ఖుష్బూ సుందర్ ఆవేదన



తొలిఅడుగు, సినిమా :తమిళనాడు రాష్ట్ర బీజేపీ వర్గాలు తనను దూరం పెట్టాయని మహిళా నేత, సినీ నటి ఖుష్బూ సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆవేదనను ఓ తమిళ మీడియాతో ఆమె పంచుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి. మిళనాడు రాష్ట్ర బీజేపీ వర్గాలు తనను దూరం పెట్టాయని మహిళా నేత, సినీ నటి ఖుష్బూ సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆవేదనను ఓ తమిళ మీడియాతో ఆమె పంచుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి.ఈ పరిస్థితులలో తన ఆవేదనను ఆమె ఓ తమిళ మీడియాతో పంచుకున్నారు. తనను రాష్ట్ర బీజేపీ నేతలు దూరం పెట్టి ఉన్నారని, తనను పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని, సమాచారం కూడా లేదంటూ ఆమె వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ విషయంగా బీజేపీ అధ్యక్షుడు అన్నామలైను ప్రశ్నించగా పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానాలు అన్నది తాను ఎవ్వరికీ ఇవ్వనని, ఈ వ్యవహారాలను పార్టీ నేత కేశవ వినాయగం చూసుకుంటారని, ఖుష్బూ ఆరోపణల గురించి తనకు తెలియదంటూ దాట వేయడం గమనార్హం.

# డార్లింగ్ యాక్షన్ ప్లాన్ వచ్చేసిందిగా..

## ఇక దబిడి దిబిడే




తొలిఅడుగు, సినిమా :తన ప్లానింగ్‌తో మిగిలిన హీరోలకు నిద్ర లేకుండా చేస్తున్నారు ప్రభాస్. ఆర్నెల్లకో ఎలా పూర్తి చేయాలో నన్ను చూసి నేర్చుకోండి అంటున్నారు. ఇప్పటికే రాజా సాబ్ షూటింగ్ 90 శాతం పూర్తైంది. ఇది కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నారు మారుతి. మరోవైపు నాన్ స్టాప్‌గా ఫౌజీ షూట్ జరుగుతూనే ఉంది. హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఫౌజీ షూటింగ్ 40 శాతం పూర్తైంది. ఎప్రిల్‌లోపే ఈ చిత్ర షూటింగ్ పూర్తి కానుందని తెలుస్తుంది. దీనికి కేవలం 90 రోజులు మాత్రమే డేట్స్ ఇచ్చారు ప్రభాస్. దీని తర్వాత స్పిరిట్ స్క్రిప్ట్‌తో ప్రభాస్ కోసం వేచి చూస్తున్నారు సందీప్ రెడ్డి వంగా. మే నుంచి ఈ చిత్రం సెట్స్‌పైకి రానుంది. స్పిరిట్ కోసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఎక్కువగా జరుగుతుంది. ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా జరుగుతున్నాయి. మేలో మొదలు పెట్టి డిసెంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేయాలనేది సందీప్ వంగా ప్లాన్. ఇందులో కొరియన్ స్టార్ డాంగ్ లీ కూడా నటించబోతున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి 2025లోనూ ఆర్నెల్లకో ప్లాన్ చేస్తున్నారు రెబల్ స్టార్.

# కాంతారా రేంజ్ లో ఇంట్రవెల్

తొలిఅడుగు, సినిమా : కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో రూపొందించిన డ్రింకర్ సాయి చిత్రం తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి, మంచి స్పందనను పొందుతోంది. "బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్" అనే ట్యాగ్ లైన్‌తో రూపొందిన ఈ చిత్రంలో హీరో ధర్మ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. తాగుబోతు పాత్రకు తగిన లుక్, నటనతో అతను అందరి హృదయాలను గెలుచుకున్నాడు అని ఎంతోమంది సినీ ప్రేక్షకులు సోషల్ మీడియాలో అభినందిస్తున్నారు. ఇక ఈ సినిమా రివ్యూ విషయానికి వస్తే.. సరికొత్త కథతో వచ్చిన ఈ చిత్రంలో హీరో పాత్ర అందరిని ఆకట్టుకుంటుంది. యానిమల్, అర్జున్ రెడ్డి రేంజ్ లో ఈ హీరో పాత్రాన్ని తీర్చిదిద్దడం గమనర్హం. ధర్మ తన పాత్రకు అనుగుణంగా ఫిజిక్, లుక్స్‌ను బాగా మెయింటైన్ చేయడంతో పాటు, అతని రియలిస్టిక్ యాక్టింగ్ ప్రేక్షకులకు మంచి ఇంటెన్స్ అనుభూతి కలిగించింది. ప్రేమ, భావోద్వేగాలు, డాన్స్, ఫైట్స్ వంటి అన్ని అంశాల్లోనూ ధర్మ తనదైన శైలిని ప్రదర్శించాడు.

మాస్ ప్రేక్షకులకు కనెక్ట్ అయిన ఇంట్రడక్షన్

సినిమాలో ధర్మ ఇంట్రడక్షన్ సీన్ మాస్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. పాటలలో అతని డాన్స్ పర్ఫార్మెన్స్ ప్రత్యేకంగా నిలిచింది. అద్భుతమైన విజువల్స్‌తో పాటలు ప్రేక్షకులపై అమితమైన ప్రభావాన్ని చూపించాయి. ఈ సినిమాతో ధర్మ యువ హీరోలలో బెస్ట్ డాన్సర్ అనిపించుకున్నాడు. ప్రీ ఇంటర్వెల్‌లో అతని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, "కాంతారా" క్లైమాక్స్ సీన్స్‌ను గుర్తు చేసేలా ఉండి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. సెకండాఫ్‌లో వచ్చే అనాథాశ్రమంలో ఎమోషనల్ సాంగ్స్, మోంటే షార్ట్ సీన్స్ ప్రేక్షకుల హృదయాలను తాకాయి. విజయవాడ విజువల్స్ అద్భుతంగా ఉండటంతో ప్రేక్షకులు విశేషంగా ఆనందించారు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో ఫ్యామిలీ ఆడియన్స్, మహిళలను ఆకట్టుకునే సన్నివేశాలు అందరి హృదయాలను కదిలించాయి.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



## బెస్ట్ వుమెన్ క్రికెటర్స్ నామినేషన్స్‌ని ప్రకటించిన ఐసీసీ.. టీమిండియా నుంచి ఒక్కరికీ చోటు దక్కలే..!

తొలిఅడుగు డెస్క్ : అంతర్జాతీయ క్రికెట్ మండలి (%×జజ%) 2024 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ వుమెన్స్ క్రికెటర్స్ నామినేషన్ జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఒక్క ఇండియన్ వుమెన్ క్రికెటర్ సైతం చోటు దక్కించుకోలేకపోయింది. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు, న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కెర్, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ పేర్లు ఉన్నాయి. టీమిండియా తరఫున స్మృతి మంధాన ఈ ఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. అయినా కూడా బెస్ట్ ప్లేయర్‌గా అవార్డుకు నామినేట్ కాలేకపోయింది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు చాలాకాలంగా చాలాకాలంగా బ్యాట్‌తో అద్భుతాలు చేస్తుందని ఐసీసీ పేర్కొంది. ఐసీసీ వుమెన్స్ ర్యాకింగ్స్‌లో వన్డేలతో పాటు టీ20ల్లోనూ బ్యాట్స్‌వుమెన్, ఆల్ రౌండర్స్‌లో టాప్-10 ప్లేయర్లలో చమరి కొనసాగుతున్నది. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటుతుంది. ఆమె ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు 30 వికెట్లు పడగొట్టింది.

ఈ ఏడాది మహిళా క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన క్రీడాకారిణిగా చమరి తన స్థానాన్ని నిలుపుకున్నది. చమరి తొమ్మిది వన్డేల్లో 65.42 సగటుతో 458 పరుగులు చేసి, తొమ్మిది వికెట్లు పడగొట్టింది. 21 టీ20 ఇంటర్నేషనల్స్‌లో 720 పరుగులు చేసి.. 21 వికెట్లు తీసింది. అమేలియా కెర్ తన అద్భుతమైన ఆటతీరుతో ఇక న్యూజిలాండ్ వుమెన్స్ టీమ్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలుపవడంతో కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికా క్రికెటర్ లారా వోల్వార్డ్ వన్డేలతో పాటు టీ20 ప్రపంచకప్‌లో అత్యధికంగా పనులు చేసి బెస్ట్ క్రికెటర్ అవార్డు రేసులో నిలిచింది. వోల్వార్డ్ 12 వన్డేల్లో 87.12 సగటుతో 697 పరుగులు చేసింది. అత్యధిక స్కోరు 184 నాటౌట్. మూడు టెస్టుల్లో 223 పరుగులు చేసింది. 9 టీ20 మ్యాచ్‌లలో 39.58 సగటుతో 673 పరుగులు చేయగా.. బెస్ట్ స్కోర్ 102. అలాగే, ఆస్ట్రేలియా క్రికెటర్ అన్నాబెల్ సదర్లాండ్ సైతం అవార్డు రేసులో నిలిచింది. ఈ ఏడాది 12 వన్డేల్లో 369 పరుగులు, 13 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.



## యువ ఆల్‌రౌండర్ నితీశ్‌రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తిన సునీల్ గవాస్కర్..!



తొలిఅడుగు డెస్క్ : టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డిని మాజీ కెప్టెన్ సునీల్ గవార్కర్ ప్రశంసలతో ముంచెత్తారు. భారత క్రికెట్ షైనింగ్ స్టార్‌గా పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కష్టాల్లో ఉన్న సమయంలో నితీశ్ అద్భుత సెంచరీ సాధించాడు. నితీశ్‌కు టెస్టు కెరీర్‌లో ఇదే తొలి సెంచరీ. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 114 పరుగులు చేశాడు. అయితే, ఈ ఇన్నింగ్స్‌తో జట్టును గెలువలేకపోయింది. హార్దిక్‌తో నితీశ్‌ను గవాస్కర్ పోల్చారు. తొలినాళ్లలో హార్దిక్ కంటే నితీశ్ చాలా బెటర్ అని చెప్పారు. స్పోర్ట్స్ వెబ్‌సైట్ కాలమ్ రాశారు. యువ స్టార్‌లలో ఒకరైన నితీశ్‌కుమార్ రెడ్డిని మెల్‌బోర్న్ టెస్ట్ తెరపైకి తెచ్చింది. హైదరాబాద్ ఫ్రాంచైజీకి ఆడుతున్న సమయంలోనూ భారత క్రికెట్ జట్టు అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్‌తో పాటు ఫస్ట్ క్లాస్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కానీ, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నితీశ్‌కు టెస్ట్ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. నితీశ్ పెర్త్, అడిలైడ్ టెస్టుల్లో 40 కంటే ఎక్కువగా పరుగులు చేశాడు. కానీ, తొలిసారిగా మెల్‌బోర్న్ టెస్టులో 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఆ తర్వాత దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమయ్యాడు. ఆస్ట్రేలియాలో టెస్టుల్లో సెంచరీ చేసిన మూడో అతి పిన్న వయస్కుడిగా నితీశ్ నిలిచాడు. సచిన్ టెండూల్కర్, రిషబ్ పంత్ మాత్రమే ఈ ఘనత సాధించారు. మెల్‌బోర్న్ టెస్ట్ నితీశ్‌రెడ్డికి ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే సెంచరీ సాధించిన సమయంలో నితీశ్‌రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి సైతం అక్కడే ఉన్నారు. సెంచరీ తర్వాత ఆయన భావోద్వేగానికి గురయ్యారు.

ఈ సందర్భంగా గవాస్కర్ స్పందిస్తూ.. పెర్త్‌లో అరంగేట్రం మ్యాచ్‌లో నితీశ్ పరిస్థితిని అర్థం చేసుకొని ఆడే క్రికెటర్ అని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రతి టెస్ట్ మ్యాచ్‌లో రోజురోజుకు రాణించాడని.. మెల్‌బోర్న్‌లో భారత జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో సెంచరీ సాధించి జట్టులో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంలో సక్సెస్ అయ్యాడని చెప్పారు. హార్దిక్ టెస్ట్ క్రికెట్‌కు దూరమైన నాటి నుంచి మీడియం పేస్‌లో బౌలింగ్, బ్యాటింగ్ చేయగల ఆల్ రౌండర్ కోసం భారత్ వెతుకుతోందని.. నితీశ్ బౌలింగ్ ప్రస్తుతం పురోగమిస్తుందని పేర్కొన్నారు. కెరీర్ మొదట్లో హార్దిక్ కంటే నితీశ్ మెరుగ్గా కనిపించాడని చెప్పారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో నితీశ్ ఇప్పటి వరకు 294 పరుగులు చేయడంతో పాటు మూడు వికెట్లు పడగొట్టాడు.

## బెంగాల్ 33వ సారి సంతోశ్ ట్రోఫీ ఫైనల్

హైదరాబాద్, తొలిఅడుగు : దేశవాళీ ఫుట్‌బాల్ టోర్నీ సంతోశ్ ట్రోఫీని పశ్చిమ బెంగాల్ రికార్డు స్థాయిలో 33వ సారి గెలుచుకుంది. మంగళవారం నగరంలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బెంగాల్.. 1-0తో మాజీ చాంపియన్ కేరళను ఓడించింది. నిర్ణీత సమయానికి ఇరు జట్లూ గోల్ చేయడంలో విఫలమయ్యాయి. అయితే అదనపు సమయంలో బెంగాల్ ఆటగాడు రాబి హన్స్‌దా(94వ నిమిషంలో) గోల్ కొట్టాడు. టోర్నీ సుదీర్ఘ చరిత్రలో అత్యధిక సార్లు ట్రోఫీ గెలిచిన జట్టుగా బెంగాల్ సరికొత్త రికార్డు నెలకొల్పింది.



## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్, రెజ్లింగ్ పోటీలు షురూ



హనుమకొండ చౌరస్తా, తొలిఅడుగు : జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం సీఎం కప్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్, రెజ్లింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాల బాలికల 1,500 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్ క్రీడలను ప్రారంభించారు. జనవరి 2 వరకు జరగనున్న ఈ పోటీల్లో అన్ని జిల్లాల నుంచి రెండు వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. తొలి రోజు రన్నింగ్, జావెలిన్‌త్రో, లాంగ్‌జంప్, రెజ్లింగ్ పోటీలు నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడా శాఖాధికారి అశోక్‌కుమార్ నాయక్ తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు, క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

## ఆయుష్ రికార్డు శతకం

తొలిఅడుగు,అహ్మదాబాద్ : ముంబై యువ క్రికెటర్ ఆయుష్ మాత్రే లిస్ట్ ‘ఏ’ క్రికెట్‌లో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. ముంబైకి చెందిన 17 ఏండ్ల ఈ కుర్రాడు.. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా నాగాలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టోర్నీలో అతి పిన్న వయసులోనే 150 ప్లస్ స్కోరు చేసిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. 17 ఏండ్ల 168 రోజుల్లోనే ఆయుష్ ఈ ఘనత సాధించాడు. గతంలో ఈ రికార్డు ప్రస్తుత భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (17 ఏండ్ల 291 రోజులు) పేరిట ఉంది. అయుష్ తన ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 15 బౌండరీల సాయంతో 181 పరుగులు చేశాడు.